ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201


# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 09-03-2026 సంపుటి : 1 సంచిక :261 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-




# భారత్ విశ్వ విజేత



## టి 20 ఫైనల్స్‌లో అద్భుత గెలుపు




- 2007, 2024 తర్వాత మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్
- పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89), బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన
- అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన భారత్


## మహిళలు దృఢంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది: మంత్రి నారాయణ



మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మహిళలకు గౌరవం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మహిళలు దృఢంగా ఉంటేనే కుటుంబం, సమాజం బలంగా ఉంటుందని చెప్పారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలను సత్కరించిన మంత్రి, స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం రూ. 1370 కోట్ల రుణాల చెక్కులు పంపిణీ చేశారు

### మహిళల ఆర్థిక సాధికారతకు

## 'స్వయం ఏపీ' బ్రాండ్



- మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు
- డ్వాక్రా ఉత్పత్తులకు జాతీయఅంతర్జాతీయ బ్రాండింగ్ కోసం 'స్వయం ఏపీ' ప్రారంభం
- మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.10,102 కోట్ల మెగా చెక్కు అందజేత
- మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు రాబోతున్నాయి
- రూ.10,102 కోట్ల రుణాలు అందజేసిన సీఎం చంద్రబాబు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడివద్ద నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నారులు షర్మిల, మహిమలతో పాటు మంత్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను ముఖ్యమంత్రి సత్కరించారు

### ఉక్కు మహిళ సోనియాగాంధీ సంకల్పంతోనే

## తెలంగాణ వచ్చింది

- మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే మా లక్ష్యం..
- విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తాం
- దేశంలో ఏ పదవైనా మహిళలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్
- దేశంలో మహిళల శ్రమకు గుర్తింపు, తగిన ఫలితం లేదు
- మహిళల ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది
- ప్రజాభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి

ఉక్కు మహిళ సోనియాగాంధీ సంకల్పంతోనే తెలంగాణ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రజాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు.



### ఇరాన్ దెబ్బకు గల్ఫ్ దేశాలు

## అతలాకుతలం

సంచలన నిర్ణయం దిశగా అడుగులు..!
అమెరికా స్థావరాలపై ఇరాన్ నిర్విరామంగా దాడులు
ఆయిల్ ఎగుమతులు నిలిచిపోవడం తగ్గుతున్న ఆదాయం



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం రోజురోజుకి తీవ్రతరం అవుతోంది. అమెరికా కూడా ఈ యుద్ధంలో పాల్గొని ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడుతుండగా.. పశ్చిమాసియా దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విజృంభిస్తోంది. ఈ క్రమంలో పశ్చిమాసియా దేశాల్లో తీవ్ర ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొనగా.. అంతర్జాతీయంగా అన్ని దేశాలపై దీని ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, యునైటెట్ అరబ్ ఎమిరేట్స్‌తో పాటు మరికొన్ని గల్ఫ్ దేశాలు సంచలన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నాయి. అమెరికాతో తమ పెట్టుబడి కాంట్రాక్టులు, ఒప్పందాలను వెనక్కి తీసుకోవాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

### మహిళలు ఆరోగ్యంపై

## శ్రద్ధ పెట్టాలి

- ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో అన్ని సాధించగలరు
- ఉమెన్ వెల్‌నెస్ సమ్మిట్‌లో మంత్రి సీతక్క




మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని, వారు ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో అన్నీ సాధించగలరని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఒమేగా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉమెన్ వెల్నెస్ సమ్మిట్--2026" కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు

### రాష్ట్రపతిని అవమానించడం

## బాధాకరం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు
ద్రౌపది ముర్ముకు ప్రోటోకాల్ ఇవ్వకపోవడాన్ని ఖండించిన ఏపీ సీఎం
రాజ్యాంగ పదవుల పట్ల గౌరవం తప్పనిసరి అని సూచన
ద్రౌపది ముర్ము ఆవేదన ఆందోళన కలిగించింది - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రోటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కల్యాణ్ హితవు పలికారు.

# వైఎస్సార్‌సీపీకి భారీ షాక్: బీజేపీ గూటికి ఆస్ట్రేలియా కన్వీనర్ చింతలచెరువు సూర్యనారాయణ రెడ్డి!

**గాయత్రి వార్తలు**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విదేశీ గడ్డపై గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నెముకలా ఉంటూ, ఆస్ట్రేలియాలో పార్టీ జెండాను రెపరెపలాడించిన కీలక నేత, ఆస్ట్రేలియా వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చింతలచెరువు సూర్యనారాయణ రెడ్డి వైసీపీకి గుడ్ బై చెప్పారు. సుమారు దశాబ్ద కాలంగా పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెంచుకుని, ఆయన భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఇప్పుడు కనిగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనూ పెను సంచలనంగా మారింది.

పార్టీ స్థాపించిన నాటి నుండి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతాలకు ఆకర్షితుడైన సూర్యనారాయణ రెడ్డి, ఆస్ట్రేలియాలో పార్టీని బలోపేతం చేయడంలో అమోఘమైన కృషి చేశారు. ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్‌గా ఉంటూ విదేశాల్లో ఉన్న తెలుగువారిని ఏకం చేయడంలోనూ, పార్టీ సేవా కార్యక్రమాలను సమన్వయం చేయడంలోనూ ఆయన పోషించిన పాత్ర మరువలేనిది. పదేళ్ల పాటు నిస్వార్థంగా శ్రమించిన ఇటువంటి కీలక నేత ఇప్పుడు పార్టీని వీడటం వైసీపీకి కోలుకోలేని దెబ్బగానే రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఆకస్మిక నిర్ణయం వెనుక పార్టీ అంతర్గత పరిణామాలు ఉన్నట్లు తెలుస్తోంది. దశాబ్ద కాలంగా పార్టీ అభివృద్ధికి తోడ్పడినప్పటికీ, స్థానిక రాజకీయాల్లో మరియు పార్టీ



నిర్ణయాత్మక ప్రక్రియల్లో తగిన ప్రాధాన్యత లభించలేదన్న అసంతృప్తి ఆయనలో ఉన్నట్లు సమాచారం. క్లిష్ట సమయాల్లో అండగా నిలిచిన నేతలను కాదని, ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆయన కొంతకాలంగా మనస్తాపానికి గురైనట్లు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అంతర్జాతీయ స్థాయిలో సాధిస్తున్న గుర్తింపు, బీజేపీ అనుసరిస్తున్న అభివృద్ధి వ్యూహాల పట్ల ఆకర్షితులై, దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలనే తపనతోనే ఆయన కాషాయ జెండాను కప్పుకున్నట్లు స్పష్టమవుతోంది. సూర్యనారాయణ రెడ్డి ఈ నిర్ణయం రాబోయే రోజుల్లో కనిగిరి రాజకీయాల్లో ఎటువంటి మార్పులకు దారితీస్తుందో వేచి చూడాలి.

# సంక్షేమ పథకాలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం :మాజీ ఎమ్మెల్యే కదిరి

**గాయత్రి వార్తలు**
కూటమి ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం రాత్రి పిసి పల్లి మండలంలోని పెద్ద ఇర్లపాడు లో వివాహ కార్యక్రమానికి హాజరైన కదిరి బాబురావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ ,20 లక్షల ఉద్యోగాలు కల్పన వంటి పథకాలు ఇప్పటికీ అమలుకాలేదన్నారు. మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి నగదును సక్రమంగా మహిళల బ్యాంకు ఖాతాలలో వేయడం లేదన్నారు .నేటికి వృద్దులకు ,వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయక పోవడం బాధాకరమన్నారు .రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు





కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు .కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కదిరి బాబురావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోలు జయరామి రెడ్డి, ముప్పూరి శ్రీనివాసులు, మడతల ఓబుల్ రెడ్డి, వైసీపి ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు లింగాలదిన్నె నరసింహారెడ్డి ,అంద్రా వెంకటేశ్వర్లు, లింగాలదిన్నె మహేందర్ రెడ్డి, గోపిరెడ్డి రోశిరెడ్డి, బోగాల జయరాం, మాలియాద్రి రెడ్డి, బోగాల మనోజ్, లెక్కల చలమా రెడ్డి, పెద్దిరెడ్డి ఓబుల్ కొండారెడ్డి, మందా మహేందర్ రెడ్డి, సాయి కుమార్, నరేష్ సాంబయ్య,ప్రకాశం జిల్లా వైసీపీ మహిళా ఉపాధ్యక్షురాలు పోలు వరలక్ష్మి,ఎరుకల రెడ్డి,ఉండేలా రామిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి కి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు

**చంద్రశేఖరపురం, గాయత్రి వార్తలు**
జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరొందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నారాయణస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవదర్శనం పొందారు. అభిషేక





సమయంలో దేవస్థానం పరిసరాలు మంత్రోచ్చారణలతో మార్మోగాయి. అర్చకులు స్వామివారికి సంప్రదాయ ప్రకారం అభిషేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరించారు అనంతరం గోపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గోశాల వద్ద గోవును పవిత్రంగా అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. తదుపరి దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువ మోర్చా నూతన కమిటీని అభినందించిన పలువురు బిజెపి నాయకులు

**చంద్రశేఖరపురం, గాయత్రి వార్తలు**
భారతీయ జనతా పార్టీ జిల్లా యువమోర్చా కమిటీలో పలు కీలక పదవులకు స్థానిక నాయకులను నియమించడం పట్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా బొగ్గవరపు నవీన్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల గోమ్స్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తాళ్లపల్లి మాల్యాద్రిని నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన వారు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి ఈ పదవులు అప్పగించిన బిజెపి రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు, అలాగే కనిగిరి నియోజకవర్గ బిజెపి







నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువతను మరింతగా సమీకరించి బలమైన సంస్థాగత నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, అదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. యువమోర్చా ద్వారా యువతలో జాతీయ భావన పెంపొందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు తమ వంతు పాత్ర పోషిస్తామని చెప్పారు. జిల్లాలో బిజెపి పార్టీ మరింత బలపడేలా కృషి చేస్తూ, బిజెపి నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నిమ్మకాలను పలువురు బిజెపి నాయకులు స్వాగతిస్తూ వారికి అభినందనలు తెలిపారు

## ముత్యాల వారి వివాహ వేడుకలో కోవిలంపాడు ప్రముఖులు



**గాయత్రి వార్తలు**
మండల కేంద్రమైన సి ఎస్ పురం పట్టణానికి చెందిన ముత్యాల లక్ష్మీనారాయణ రెడ్డి – లలితాదేవి దంపతుల కుమార్తె కీర్తి రెడ్డి మరియు కళ్యాణ్ రెడ్డి ల వివాహ వేడుక ఆదివారం విజయవాడలోని వై కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు కోవిలంపాడు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, దొనపాటి లక్ష్మీనారాయణ, గోను వెంగల్ రెడ్డి, దొనపాటి మాధవరెడ్డి, గోను రాజశేఖర్ రెడ్డి, పాపిజెన్ని రమణారెడ్డి, దొనపాటి మహేష్ రెడ్డి బ్రదర్స్, కేశవరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**గాయత్రి వార్తలు**
పిసి పల్లి మండలంలోని పెద్ద ఇర్లపాడు గ్రామానికి చెందిన కరణం గంగయ్య కుమారుడు వివాహం శనివారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు

## పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు మహిళా సిబ్బందికి ఘన సన్మానం





**గాయత్రి వార్తలు**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి పోలీస్ స్టేషన్‌లో శనివారం నాడు మహిళా శక్తిని గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజ రక్షణలోనూ, పరిపాలనలోనూ మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను స్మరించుకుంటూ, స్టేషన్‌లో విధి నిర్వహణలో నిమగ్నమైన మహిళా సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (జ×) శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, స్టేషన్‌లో పని చేస్తున్న మహిళా హోమ్ గార్డ్ మరియు స్వీపర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను కొనియాడుతూ సిఐ శ్రీనివాసరావు స్వయంగా వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలను మరియు బహుమతులను అందజేసి సన్మానించారు.?ఈ వేడుకలో కనిగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ (ా×) సందీప్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం గర్వకారణమని, విధి నిర్వహణలో వారు చూపుతున్న అంకితభావం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేవలం రక్షణ రంగంలోనే కాకుండా, ప్రతి రంగంలోనూ మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని, వారిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ కుటుంబం తరపున మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం స్టేషన్‌లో పండుగ వాతావరణాన్ని నింపింది.

## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**గాయత్రి వార్తలు**



రేగులచెలక పంచాయతీ పరిధిలో ప్రజల నివాస ప్రాంత సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు కలివెల థామస్ అన్నారు ఆదివారం రేగులచిలక సిపిఎం పార్టీ శాఖా సమావేశం థామస్ అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ రేగులచెలక ఎస్సీ ఎస్టి బీసీ కాలనీలలో మురుగు కాలవలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మురుగు కాలవలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎస్సీ కాలనీలో అందరికి నీటిసరఫరా జరగటంలేదని కాలనీలో ఇంకో బోరు ఏర్పాటు చేయాలన్నారు దళితుల స్మశానం లో చెట్లు తొలగించి ఆప్రాంతంలో వరద నీరు నిల్వకుండా చూడాలన్నారు. పంచాయితీలో ఉండే ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలన్నారు. ఈ సమావేశం లో సిపిఎం జిల్లా నాయకులు యు. వెంకటేశ్వర్లు, పిడతల రాజు, బోయిన ఆశీర్వాదం, గండి ప్రభాకర్, యారవ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు

# చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

**- మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం**
**- రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం**
**- నూజివీడులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడులో ఆదివారం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలను మంత్రి పార్థసారధి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల ఆర్థిక, సమాజిక, రాజకీయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. మహిళలకు అవకాశం, ప్రోత్సాహం అందిస్తే పురుషులకంటే ఎక్కువగా ఏ కార్యక్రమానైనా సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. ప్రపంచస్థాయి కంపెనీలలో పురుషులతో సమానంగా మహిళలు తమ సత్తాను చాటుతున్నారన్నారు. మంచి సమాజం రూపకల్పనలో మహిళల పాత్ర ప్రముఖమైనదన్నారు. రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రధానమైన స్వయం సహాయక సంఘాలను ఉద్యమ రీతిలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. ఒకప్పుడు కుటుంబానికే పరిమితమైన మహిళను అన్ని రంగాలలో ప్రధాన పాత్ర పోషించే స్థాయికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకువచ్చాన్నారు. మన మహిళలు ప్రపంచాన్ని ఏలే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. మన దేశంలోని మహిళలు ప్రపంచంలోనే నెంబర్ వన్ మహిళలుగా గుర్తింపు పొందారని, ప్రపంచ స్థాయి కంపెనలలో మహిళలు పురుషులకు ధీటుగా తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. భారతీయ మహిళలు మన దేశ సంస్కృతి, కుటుంబ వ్యవస్థలకు ఉత్తమమైన గుర్తింపును తీసుకువచ్చారన్నారు. కుటుంబాన్ని, పిల్లలకు చక్కగా తీర్చిదిద్దడంలో మహిళ పాత్ర ప్రముఖమైనదన్నారు. మహిళా సంక్షేమంలో భాగంగా డ్వాక్రా రుణాలు, స్త్రీ నిధి రుణాలు అందించడంతోపాటు, ప్రభుత్వ ఇళ్ల స్థల పట్టాలను కూడా మహిళల పేరుమీదే రిజిస్టర్ చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తీ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని, ముఖ్యంగా తమ ప్రాంతంలో కళాశాలలు లేని విద్యార్థినులు దగ్గర ప్రాంతాలలోని కళాశాలలో ఉన్నత విద్యలు అభ్యసించేందుకు స్త్రీ శక్తీ పథకం ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మహిళల భద్రతకు గర్భస్థ లింగ నిర్ధారణ నివారణ చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటివి అమలు చేస్తున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కుటుంబాన్ని చక్కగా నిర్వహిస్తూ, పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నదని , మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా రుణాలు మంజూరుతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దెందుకు ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో జెడ్పి సిఈఓ శ్రీహరి, మునిసిపల్ చైర్ పర్సన్ రామినేని త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మండలాధ్యక్షురాలు ఆరెపల్లి శిరీష, జెడ్ పిటిసి కృష్ణంరాజు, మునిసిపల్ కమిషనర్, తాసిల్దార్, ఎంపిడిఓ, డిఆర్డి ఏ, ఐసిడిఎస్, తదితర శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మంత్రి పార్థసారధి పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను దుశ్శాలువా, మెమెంటోలతో మంత్రి సన్మానించారు.

## బండ్లమూడి వారి నూతన వస్త్ర బహూకరణ వేడుకకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



గాయత్రి వార్తలు

కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో బండ్లమూడి వెంకటరావు మనమరాలి నూతన వస్త్ర బహూకరణ వేడుకకు మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి చింత నిహారికను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వైఎస్ఆర్సిపి నాయకులు వట్టెం మనోహర్



గాయత్రి వార్తలు

మల్కాపురం వాస్తవ్యులు గోపిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వైఎస్ఆర్సిపి నాయకులు వట్టెం మనోహర్ ఈ వేడుకలో వైఎస్ఆర్సిపి టౌన్ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు మరియు దేరంగుల తిరుపతిరావు కనపర్తి సత్యశీ పాల్గొన్నారు

# అన్నిరంగాల్లో మహిళలే రాణిస్తున్నారు

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

మహిళలకు ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో పనిచేస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా స్థానిక గిరిజన భవన్ లో ఆదివారం సాయంత్రం ఏ పి ఎన్జీవోస్ ఏలూరు విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషుల కంటే అధికంగా రాణిస్తారన్నారు. మహిళలు పురుషులతో దేంట్లోనూ తీసిపోరని, ప్రోత్సాహం, అవకాశం, చేయూత అందిస్తే పురుషులకంటే ఎక్కువుగా తమ సత్తా చూపుతారన్నారు. మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, కుటుంబంలో ఒక మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, ప్రతీ ఇంట్లో బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతీ మహిళా విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు పురుషులకు ఏ విషయంలో కూడా తీసిపోరని, అన్ని రంగాలలో పురుషులకంటే మహిళలకు ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో పనిచేస్తారన్నారు. మహిళల సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చేయూతను ఇస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ప్రగతిపథంలో నడవాలన్నారు. మన దేశానికీ చెందిన మహిళలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమసత్తాను చాటి, మన దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ మహిళా తనకు అభిరుచి ఉన్న రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రయత్నించాలని, అందుకు తగిన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులను వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగినులకు మెమొంటోలను కలెక్టర్ బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి



ఆర్.వి. నాగరాణి, ఐసిడిఎస్ పీడీ పి . శారద, ఏ. పి . ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు వెంకట రామారావు, ఏ. పి . ఎన్జీవోస్ నాయకులు హరనాథ్, వివిధ శాఖల మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన మోర్చా అధ్యక్షులు ఎలకతి సుజిత్



గాయత్రి వార్తలు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల చెందిన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి ఎలగతి సుజిత్ కరీంనగర్ లో మర్యాదగాపూర్వకంగా కలిసిన పలు అంశాలపై చర్చించుకోవడం జరిగింది

# జనసేన పార్టీలోకి 50 కుటుంబాలు చేరిక

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

కొయ్యలగూడెం మండలం,డిప్పకాయలపాడు గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమక్షంలో ఆదివారం జనసేన పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి జనసేన పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజలలో విశేష స్పందన పొందుతున్నాయని అన్నారు. పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం జనసేన పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పవన్ కళ్యాణ్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎంతో మంది యువత, ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తుండటం ఆనందకరమైన విషయమని అన్నారు. దిప్పకాయలపాడు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీ విధానాలపై విశ్వాసం ఉంచి పార్టీలో చేరడం పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి



ఒక్కరూ గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడున్న మహిళలతో కలిసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కేక్ ను కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, మెట్ట బుచ్చిరాజు, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్, గొలిశెట్టి శ్రీనివాస్, దిప్పకాయలపాడు జనసేన నాయకులు మారిశెట్టి సాయి, ములకాల సురేష్, కడిమి ప్రసాద్, దేవరపల్లి విసు, మారిశెట్టి మణికంఠ పాల్గొన్నారు.

# అపురూపమైనది ఆడజన్మ

**- మహిళలకు సన్మానం సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు నాగు, ఉపసర్పంచ్ రాజు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

అమ్మగా, చెల్లిగా, భార్యగా కూతురుగా ఇన్ని పాత్రలను పోషిస్తూ,మెప్పిస్తున్న ఆడజన్మ సృష్టిలో అపురూపమైనదని టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు), ఉపసర్పంచ్ పిచ్చుక రాజు కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొంతమంది మహిళలను ఆదివారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ మడకం సుజాత, మాజీ ఎంపీటీసీ పెంకె పుష్ప, వార్డు మెంబర్లు బుయ్యన అపర్ణ,హసీనా, ఈశ్వరమ్మ లకు పసుపు,కుంకుమలతో పాటు పుష్ప గుచ్చాలను అందజేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. అందరికంటే వయసులో చిన్నవాడైన ములిశెట్టి నాగును "నాగన్న"అని పిలుస్తున్నామంటే అతని మంచితనం ఏంటో అందరూ అర్థం చేసుకోవాలని,అన్నా అంటే అర్ధరాత్రి అనికూడా చూడకుండా వచ్చి సాయం చేస్తాడని ఆ మహిళలు నాగును కొనియాడారు. రెండవసారి టిడిపి కుకునూరు మండల అధ్యక్షుడిగా ఎంపికైనందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను,పాదం రాము,బాలాజీ, హరిబాబు,రామరాజు,నరుకుళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శ్రీ శక్తి పురస్కారాలు

**– స్వయంకృషి సేవా సంస్థను అభినందించిన సిడిపిఓలు ఆశ బేగం, సరోజిని**





**గాయత్రి వార్తలు**
స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు స్త్రీ శక్తి పురస్కారాలు అందజేయడం ఎంతో గొప్ప విషయమని సిడిపిఓ లు షేక్ ఆశ బేగం, సరోజిని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం భాగంగా మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించడమైంది. సీడీపీఓ లు షేక్ ఆశా బేగం, సరోజిని లు మాట్లాడుతూ మహిళలపై వివక్షను తొలగించి సమాన హక్కులు కల్పించి సమాజ అభివృద్ధికి చాలా అవసరమని తెలిపారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు, వివిధ రంగాలలో ప్రతిభ ఉన్న మహిళలకు స్త్రీ శక్తి పురస్కారాలు స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ అందజేయడం ఎంతో గొప్ప విషయమని నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థను స్థాపించి విద్య కోసం, వైద్యం కోసం వృద్ధులు, ఒంటరి మహిళలకోసం , పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం, గంజాయి , కొకైన్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం, బాల్య వివాహాలపై, బాలల హక్కులపై అవగాహన కల్పించడం వంటిఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని పలువురు ఆయన సేవలను కొనియాడారు. అన్నారు. ప్రత్యేకపోస్టర్ల ద్వారా మహిళల హక్కులు, మహిళా చట్టాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు బాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్,, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గల్లా చెన్నయ్య , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కావేరి రసూల్, అంగన్వాడి సూపర్వైజర్లు దేవకృపావరం, గోళ్ల .పద్మజ, ఎస్వీఎస్ పార్వతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి వెంకటేష్



**గాయత్రి వార్తలు**
సీనియర్ రాజకీయ నాయకులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం ఒంగోలు లోని మాగుంట క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ ఎంపీ మాగుంటకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సేవలను ప్రశంసించారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందారని ఉన్నారు

సర్పంచ్ లక్ష్మికి సన్మానం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుట్టాయగూడెం,నూతిరామన్నపాలెం గ్రామ సర్పంచ్ పోడియం లక్ష్మితోపాటు మహిళలను ఆదివారం పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలరాజు గారు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళలకు ఎనలేని అవకాశాలు కల్పించిందన్నారు...
మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళలు నాయకత్వ స్థానాల్లో ఎదగడానికి మార్గం సుగమం అయ్యిందని తెలిపారు.
మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు...మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడితే మహిళలకు మరింత ప్రాధాన్యం ఇచ్చి ఇంకా ఎక్కువ అవకాశాలు కల్పిస్తామని బాలరాజు తెలిపారు.

## ఏపీఎస్ ఆర్టీసీ లో మహిళలకు ఉత్తమ పురస్కారాలు..



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**
అంతర్జాతీయ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా ఏపీఎస్ఆర్టీసీ డిపిటివో కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలను జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నం ఆదివారం అందజేశారు. ఉత్తమ సేవలను అందించిన మహిళలను గుర్తించి ప్రశంస పత్రాలను వారికి అందించారు. ఏ బాధ్యతను అప్పగించిన పురుషుల కంటే మహిళలు అంకిత భావంతో పనిచేస్తారని షబ్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: షేక్ రజియా

**గాయత్రి వార్తలు**



సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి రాణించాలని యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి షేక్ రజియా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో సి.ఎస్.పురం, పామూరు మండల శాఖల సహకారంతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షేక్ రజియా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళల సాధికారతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, కుటుంబ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్య రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా కీలక బాధ్యతలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినీ లను సన్మానించారు ఈ కార్యక్రమములో మహిళా ఉపాధ్యాయులు బివి లక్ష్మి, జి పార్వతి, షేక్ మేరీషా, ధనలక్ష్మి, పద్మావతి, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ జె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

**– మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు**

**గాయత్రి వార్తలు**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు 100 రోజుల బాల్య వివాహాల నిర్మూలన ప్రచార కార్యక్రమం (బాల్ వివాహ ముక్త భారత్) ముగింపు సందర్భంగా కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో ఆదివారం కనిగిరి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి జయంతి అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాలికల హక్కులు, విద్య, భద్రత మరియు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలు ధైర్యంగా ముందుకు సాగుతూ తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునేలా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. కనిగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు,న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ లింగ సమానత్వం, మహిళా హక్కుల ప్రాముఖ్యతపై వివరించారు. మహిళలు ఎదుర్కొనే వివక్ష, అసమాన అవకాశాలు, లింగ ఆధారిత హింస వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే మహిళల భద్రత కు ఎలాంటి ఇబ్బందులు కలిగిన మండల న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించవచ్చని తెలిపారు. బాల్య వివాహ రహిత భారతదేశం లక్ష్యంతో 100 రోజుల ప్రచారంలో భాగంగా ముగింపు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం వసతి గృహంలో పనిచేస్తున్న సంక్షేమ అధికారి జయంతి తో పాటు కమాటి,కుక్, వాచ్ విమెన్ లను ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి సన్నిధిలో మన్నేపల్లి రవికుమార్

**గాయత్రి వార్తలు**



జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ, మన్నేపల్లి నవీన్ ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ, మన్నేపల్లి నవీన్ కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని నారాయణస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు కూడా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## కందుకూరులో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**గాయత్రి వార్తలు**



కందుకూరు పట్టణంలోని జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఐసీడీఎస్, డిఆర్డిఏ, మెప్మా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ఇంద్రాణిలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూ స్వయం శక్తితో ఎదగడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా వ్యవస్థ రాష్ట్ర మహిళల ఆర్థిక గమనాన్నే మార్చివేసిందని కొనియాడారు. దీపం పథకం ద్వారా మహిళల వంట కష్టాలను తీర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం', 'స్త్రీ శక్తి' కింద ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలతో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల చదువుల కోసం 'ఎన్టీఆర్ విద్యాలక్ష్మి', వివాహాల కోసం 'ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి' పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, కందుకూరు త్వరలో పారిశ్రామిక కేంద్రంగా మారి వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించబోతోందని, ఇందుకోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే త్వరలోనే వీవోఏలకు సెల్ ఫోన్లు, ఏపీఎంలకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు చేయకుండా వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించాలని కోరారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ, దేశంలోని ఐఏఎస్ అధికారుల్లో 40 శాతం మహిళలే ఉండటం గర్వకారణమని, ఏపీలోని డ్వాక్రా సంఘాల పనితీరు దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. ఈ వేడుకల సందర్భంగా నియోజకవర్గవ్యాప్తంగా 1,683 స్వయం సహాయక సంఘాలకు రూ. 238 కోట్ల రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరికీ ఎమ్మెల్యే సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించడంతో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాళ్లు కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.